RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ఎడిటర్ : జి.శ్రీనివాస్   సంపుటి : 2   సంచిక : 161   శనివారం, ఏప్రిల్ 12 2025,   పేజీలు - 4   వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
7382966665
7382566600



## హనుమాన్ శోభయాత్ర
### ఈ మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్ :**హైదరాబాద్ నగరంలో శనివారం (ఏప్రిల్ 12న) హనుమాన్ జయంతి సందర్భంగా శోభయాత్రను ఘనంగా నిర్వహించేందుకు భక్తులు సిద్ధమయ్యారు. ఈ శోభయాత్ర గౌలిగూడలోని శ్రీరామ మందిరం వద్ద ఉదయం 11 గంటలకు ప్రారంభమై.. తాడ్ బండ్‌లోని శ్రీ హనుమాన్ మందిరం వద్ద ముగిస్తుం ది. హనుమాన్ శోభయాత్ర మార్గం పరిశీలిం చినట్లయితే.. పుత్లిబౌలి క్రాస్ రోడ్స్, ఆంధ్రాబ్యాంక్ క్రాస్ రోడ్స్, కోఠి, సుల్తాన్ బజార్ క్రాస్ రోడ్స్, రామ్ కోఠి క్రాస్ రోడ్స్, కాచిగూడ క్రాస్ రోడ్స్, నారాయణగూడ వైఎంసీఏ, చిక్కడపల్లి క్రాస్ రోడ్స్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, అశోక్ నగర్, గాంధీనగర్ బ్యాక్ సైడ్ వైశ్రాయ్ హోటల్.

# ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో
## హైదరాబాద్ విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ రహదారి



**హైదరాబాద్:**రానున్న వందేళ్ల అవసరాలకు అనుగుణంగా డ్రైపోర్ట్‌కు రూపకల్పన చేయాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచిం చారు. రీజినల్ రింగ్ రోడ్డు సమీపంలో సరైన ప్రాంతంలో డ్రైపోర్ట్ ఉండాలని చెప్పా రు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మా ణం, ఆర్ఆర్ఆర్‌పనుల పురోగతిపై ముఖ్య మంత్రి రేవంత్ శుక్రవారం ఉన్నత స్థాయి సమావేశంలో సమీక్షిం చారు. హైదరాబాద్ - విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ రహదారిఇటీవల రాష్ట్ర పునరి జన అంశాలపై ఢిల్లీలో జరి గిన తెలంగాణ, ఏపీ అధికారుల సమా వేశంలో హైదరాబాద్ - విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణానికి అవసరమైన డీపీఆర్ తయారీకి సూత్రప్రాయ ఆమోదం తెలపాలని కేంద్ర హోం శాఖ కార్యదర్శి ఆదేశించిన నేపథ్యంలో ఆ పనులపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి సూచించారు .రీజినల్ రింగు రోడ్డు ఉత్తర భాగానికి సంబంధించిన భూ సేకరణ పూర్తి చేయాలని, దక్షిణ భాగం డీపీఆర్ కన్సల్టెన్సీ నివేదికను త్వరగా పూర్తి చేయాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. హైదరాబాద్ నగరాన్ని ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌తో అనుసం ధానించేలా జాతీయ రహదారికి ప్రతిపా దనలు తయారు చేసి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థకు పంపిం చాలని ముఖ్య మంత్రి సూచిం చారు.హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు కొత్త జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలని చెప్పారు.



## మోడీ సర్ నిజంగా దౌత్య విజయమేనా

**ముంబై :**2008, నవంబరు 26న ముంబైలోని తాజ్ హోటల్ సహా.. పలు ప్రాంతాల్లో సంభవించిన వరుస పేలుళ్ల ఘటన దేశాన్నే కాదు.. ప్రపంచ వ్యాప్తంగా కూడా.. తీవ్ర ఆందోళన, కలకలం రేపాయి. ఎందుకంటే.. దలాల్ స్ట్రీట్‌కు వ్యా పారం పరంగా అంత పెద్ద పేరు ంది. నాటి ఘటనలో పదుల సంఖ్యలో పౌరులు చనిపోయారు. వందల కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. వీటన్నింటికీ మించి.. భారత్.. ఉగ్రవాద ముప్పులో చిక్కుకు పోయిందన్న వాదన కూడా వినిపించింది.ఈ ఘటననే 26/11గా పేర్కొంటారు.

## నిరుద్యోగులకు అదిరిపోయే గుడ్ న్యూస్..
### ఉద్యోగాల భర్తీపై ప్రభుత్వం కీలక ప్రకటన



**వరంగల్ :** తెలంగాణ తెచ్చుకుంది ఉద్యోగాల కోసమేనని మంత్రి సీతక్క తెలిపారు. వరంగల్ ఎంకే నాయుడు కన్వెన్షన్‌లో ఇవాళ(శుక్రవారం) మెగా జాబ్‌మేళా నిర్వహించారు. ఈ మెగా జాబ్‌మేళాను మంత్రులు సీతక్క, కొండా సురేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. మెగా జాబ్‌మేళాకు భారీ స్పందన వచ్చిందని అన్నారు. భారీ సంఖ్యలో నిరుద్యోగులు తరలివచ్చారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 60వేల ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తుచేశారు. త్వరలో అంగన్‌వాడీ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. ఇలాంటి జాబ్‌మేళాను నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని సూచించారు. అవకాశాలు వస్తే వాటిని వదులుకోవద్దని అన్నారు. తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని చెప్పారు. సొంత ఊరు దాటితేనే.. భవిష్యత్తు బంగారం అవుతుందని మంత్రి సీతక్క తెలిపారు.60 కంపెనీల ద్వారా 11వేల ఉద్యోగాలు కల్పిస్తున్నామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎన్నికల ముందు తాము చెప్పామని.. అందులో భాగంగానే ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్‌పై ప్రత్యేక దృష్టి సాధించారని చెప్పారు.

## మంత్రుల పేషీలలోని చెద పురుగులను
# ఏరి వేస్తున్న చంద్రబాబు



**అమరావతి :**వెలగపూడి ఏపీ ప్రభుత్వంలో కీలక నిర్ణయాలు జరుగుతున్నాయి. ప్రభుత్వం ఏర్పడి పది నెలల కాలం పూర్తి అవుతోంది. ఈ సమయంలో మంత్రుల పని తీరు పైన ముఖ్యమంత్రి ఫోకస్ చేసారు. ఇప్పటికే మంత్రులకు ర్యాంకులు ఇస్తున్నారు. సమర్ధవంతంగా పని చేయాలని సూచిస్తున్నారు. ఇదే విధం గా మంత్రుల పేషీలు.. వారి సిబ్బంది పైనా ఫోకస్ చేసారు. ప్రభుత్వం ఏర్పాటైన తొలి రోజుల్లోనే మంత్రులు తమ సిబ్బంది నియామకంలో కీలక సూచనలు చేసారు. కాగా, ఇప్పుడు మంత్రులు ఏరి కోరి తెచ్చుకొని.. విమర్శలకు కారణమవుతున్నవారి పైన కఠిన చర్యలకు సిద్దమయ్యారు. తాజాగా తీసుకున్న నిర్ణయంతో మంత్రుల పేషీల్లో సంచలనంగా మారుతోంది. చంద్రబాబు నిర్ణయంతో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మంత్రులు తమ వ్యక్తిగత.. పేషీ సిబ్బంది విషయంలో ఏ రకమైన విమర్శలకు తావు లేకుండా నిర్ణయాలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. కొందరు మంత్రుల పేషీల్లో సిబ్బందిపైన ఆరోపణలు ఉన్నాయి. కొద్ది రోజుల క్రితం హోం మంత్రి అనిత సిబ్బంది విషయంలో ఆరోపణలు రావటంతో తప్పించారు. ఆ తరువాత మంత్రులు అలర్ట్ అయ్యారు. కొందరు మంత్రుల ఓఎస్డీలు, పేషీ సిబ్బంది పైన విమర్శలు వినిపిస్తున్నాయి. వైసీపీ హయాంలో పని చేసిన వారినే కొందరు మంత్రులు కొనసాగించటం పైన ఫిర్యాదులు అందాయి. అయితే, కీలక శాఖల మంత్రుల వద్ద పని చేస్తున్న కొందరు సిబ్బంది పైన వస్తున్న విమర్శలతో ముఖ్యమంత్రి నివేదికలు కోరారు. వాటి ఆధారంగా చర్యలు తీసుకుంటున్నారు. కొల్లు ఓఎస్డీ తొలిగింపు తాజాగా మంత్రి కొల్లు ఓఎస్డీ తొలిగింపు వ్యవహారం మంత్రుల వద్ద చర్చగా మారింది. ఎక్సైజ్, గను ల

# రేవంత్‌కు బీజేపీ ఎంపీ సపోర్ట్..
### కేటీఆర్ సంచలన ఆరోపణలు



**హైదరాబాద్, ఏప్రిల్ 11:** కొద్ది రోజులుగా హెచ్‌సీయూ భూముల వ్యవహారం రాష్ట్రాన్ని కుదిపేస్తోంది. హెచ్‌సీయూ భూములు పరిరక్షించాలంటూ విద్యార్థులు ఆందోళనకు దిగగా.. ఆ భూములు తమవే అని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. హెచ్‌సీయూ భూముల వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. అలాగే ఈ భూములకు సంబంధించి ప్రతిపక్షాలు కూడా ప్రభుత్వాన్ని తీవ్రంగా తప్పుబడుతున్నాయి. తాజాగా మాజీ మంత్రి కేటీఆర్ %మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పించారు.హెచ్‌సీయూ భూముల వెనుక 10 వేల కోట్ల ఆర్థిక కుంభకోణం ఉందన్నారు. కుంభకోణానికి కర్త, కర్మ, క్రియ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ ఆరోపించారు. అటవీ భూమిని తాకట్టు పెట్టడం, అమ్మే అధికారం ప్రభుత్వానికి కూడా లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి అన్నీ తెలిసే భారీ ఆర్థిక నేరానికి పాల్పడ్డారని మండిపడ్డారు. ఒక బీజేపీ ఎంపీ సపోర్ట్‌తో రేవంత్ రెడ్డి.. హెచ్‌సీయూ భూముల కుంభకోణానికి తెరతీశారని వ్యాఖ్యలు చేశారు. ట్రస్ట్ ఎడ్వైజర్స్ ఇన్వెస్ట్మెంట్ అనే కంపెనీ రేవంత్ రెడ్డికి బ్రోకరిజం చేసిందన్నారు. అందుకు గాను .. సదరు కంపెనీకి రూ.170 కోట్లు లంచం ఇచ్చారన్నారు. రేవంత్ రెడ్డి పాలన అంటేనే.. మోసం, విధ్వంసం, దృష్టి మళ్లించడమనే త్రీడీ విధానంతో పేదల బతుకులను కాంగ్రెస్ నాశనం చేస్తోందని మండిపడ్డారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంతో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోందన్నారు.అటవీ భూమిని అమ్మాలని రేవంత్ ప్రభుత్వం చూస్తోందన్నారు. నామమాత్రపు జీవోతో అమ్మకానికి పేపర్లు రాసిచ్చారన్నారు. రిజిస్ట్రేషన్ వ్యాల్యూ ప్రకారం ఆ భూమి విలువ రూ.5,239 కోట్లు అని చెప్పుకొచ్చారు.
ఆ భూమి విలువ రూ.30 వేల కోట్లు అని ప్రభుత్వం చెబుతోందని.. లేని భూమి ఉన్నట్లు చూపి లోన్ తీసుకోవాలని చూశారని వ్యాఖ్యలు చేశారు. భయంకరమైన ఆర్థిక దోపిడీకి రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. పర్యావరణ విధ్వంసం మాత్రమే కాదు.. అతిపెద్ద కుంభకోణం అని వ్యాఖ్యలు చేశారు. తమది కాని భూమిని టీజీఐఐసీ ఎలా తాకట్టు పెడ్తుంది అని మాజీ మంత్రి ప్రశ్నించారు. స్కామ్‌పై కేంద్ర దర్యాప్తు సంస్థలు, ఆర్బీఐకి ఫిర్యాదు చేస్తామన్నారు. స్కామ్‌లో రేవంత్ రెడ్డికి సహకరిస్తుంది బీజేపీనే అని ఆరోపించారు. ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థికమంత్రికి తెలియకుండా ఈ వ్యవహారం జరిగిందన్నారు. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే వెంటేనే సీవీసీ, సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కేంద్రం స్పందించకుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య ఒప్పందం ఉన్నట్లే అంటూ వ్యాఖ్యలు చేశారు. హెచ్‌సీయూ భూముల వెనుక క్విడ్ ప్రోకో ఉందన్నారు. సదరు బీజేపీకి రేవంత్ రెడ్డి కొన్ని లాభాలు చేయబోతున్నారన్నారు. ఆర్బీఐ నిబంధనలు పాటించకుండా.. 10వేల కోట్లు తెచ్చారన్నారు. లిటికేషన్ ల్యాండ్‌కు ఐసీఐసీఐ బ్యాంకు ఎలా లోన్ ఇచ్చిందని ప్రశ్నించారు.



## ఢిల్లీని కమ్మేసిన ఇసుక తుఫాను..
### రెడ్ అలర్ట్, 15 విమానాలు రద్దు

**న్యూఢిల్లీ:** వేసవి తాపంతో అల్లాడుతున్న ఢిల్లీని వరుసగా రెండోరోజైన శుక్రవారంనాడు కూడా బలమైన ఈదురు గాలులు, ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు చుట్టుముట్టాయి. ఇసుకు తుఫాను ముట్టడించడంతో సిటీలోనూ, పరిసర ప్రాంతాల్లోనూ దట్టమైన మేఘాలు కమ్ముకుని చిమ్మ చీకట్లు కమ్ముకున్నాయి. దీంతో వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాబోయే కొద్దిగంటలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు చేసింది. వాతావరణ ప్రతికూలత కారణంగా ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి 15 విమానాలను రాకపోకలను దారి మళ్లించారు. రాజధాని నగరంలోని మండి హౌస్, ఢిల్లీ గేట్ సహా పలు ప్రాంతాల్లో బలమైన గాలులతో చెట్ట కొమ్మలు విరిగిపడ్డాయి.

## అమెరికాకు షాక్ ఇచ్చిన చైనా..
### సుంకాలు 125 శాతానికి పెంపు




**అమెరికా :**అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం మరింత ముదురుతోంది. డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని అమెరికా ప్రభుత్వం చైనా ఉత్పత్తులపై సుంకాలను 145 శాతానికి పెంచడంతో, బీజింగ్ కూడా అదే స్థాయిలో ప్రతిస్పందించింది. అమెరికా ఉత్పత్తులపై సుంకాలను ఏకంగా 125 శాతానికి పెంచుతూ చైనా తాజాగా ప్రకటించింది. ఈ చర్యలు శనివారం నుంచి అమల్లోకి వస్తాయని చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది.ఈ పరిణామాలపై స్పందించిన చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఇది కేవలం ఒక "నంబర్ గేమ్" అని అభివర్ణించింది. తక్షణ ఆర్థిక ప్రభావం పెద్దగా ఉండకపోవచ్చు, కానీ దీర్ఘకాలంలో రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని హెచ్చరించింది. పరస్పరం విధించుకున్న సుంకాలను తొలగించాలని అమెరికాను కోరింది. అంతేకాకుండా అమెరికా వేసే టారిఫ్‌లను ఇకపై పట్టించుకోబోమని స్పష్టం చేసింది. వాషింగ్టన్ సుంకాలను ప్రపంచ వాణిజ్య సంస్థ లో సవాలు చేయనున్నట్లు చైనా మీడియా పేర్కొంది.మరోవైపు, అమెరికా విధించిన సుంకాలపై చైనా ప్రజలు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభ
# అనుమతి బంతి హైకోర్టులో

**హైకోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్**
**కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు సూచన**
**17కి వాయిదా వేసిన హైకోర్టు**



**హైదరాబాద్:**హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పోలీసులు అనుమతిపై జాప్యం చేస్తుదంటంతో ఆ పార్టీ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఈ నెల 17కి వాయిదా వేసింది. సభకు అనుమతిచ్చేలా పోలీసులను ఆదేశించాలంటూ బీఆర్ఎస్ నేతలు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ నెల 27న ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా దీన్ని ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ తరపు న్యాయవాది పేర్కొన్నారు.
అయితే 17 లోపు సభ అనుమతిపై నిర్ణయం తీసుకోవాలని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను హైకోర్టు ఈనెల 21 కి వాయిదా వేసింది. అలాగే వరంగల్ పోలీసులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కాగా.. ఈనెల 27న హనుమకొండలోని ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభ నిర్వహించాలని నిర్ణయించారు. హోంశాఖ ముఖ్య కార్యదర్శి, వరంగల్ సీపీ, కాజీపేట ఏసీపీని ఓరాస ప్రతివాదులుగా చేర్చింది.ప్రతివాదులకు హైకోర్టు నోటీసులుప్రతివాదులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది.

# మృతి చెందిన నాగరాజు కు నివాళులు అర్పించిన కాంగ్రెస్ శ్రేణులు



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మడిపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాందారి నాగరాజు ప్రమాదవశాత్తు మృతి చెందాడు. అతని భౌతిక కాయానికి పూలమాల వేసి కాంగ్రెస్ జెండాను కప్పి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి బ్లాక్ అధ్యక్షులు తంగళ్ళపల్లి తిరుపతి మడిపల్లి మాజీ సర్పంచ్ సుమలత విజయ్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు మాచర్ల మహేందర్ గౌడ్, సంద రాజు సంతోష్ ప్రదీపు కిరణ్ రమేష్ అక్బర్ జక్కల శ్రీనివాస్ కృష్ణమూర్తి, చిర్ర రమేష్, శ్రీధర్ రమేష్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ జైత్రయాత్ర


**చేగుంట కోఆర్డినేటర్ మల్లారెడ్డి**



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 11:** రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొండాపూర్, బోనాల గ్రామం లో మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్‌తో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటా జైత్రయాత్ర వివరాలను తెలియ జేస్తూ కార్యకర్తలు పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ జనరల్ సెక్రటి మొజామిల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ ఉపాధ్యక్షులు మద్దూరి రాజు కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు అయిత పరంజ్యోతి సంద్రుగు శ్రీకాంత్, సాయి కుమార్ గౌడ్ గ్రామ అధ్యక్షులు రామేష్,ఉపాధ్యక్షులు సంతోష్,గోపాల్ రెడ్డి,శ్రీకాంత్ గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బలహీనుల బలం జ్యోతిబాపూలే మాజీ మేయర్ శాంతి కోటేష్ మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ మల్లెపూల శ్రీకాంత్ యాదవ్





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్ :**సంఘసంస్కర్త, బలహీనుల బలం మహాత్మా జ్యోతిరావు పూలే అని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ మాజీ మేయర్ శాంతి కోటేష్, మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ గుప్తా, వారి సేవలను కొనియాడారు. శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఏర్పాటు చేసిన వేర్వేరు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ హాజరై పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాజీ మేయర్ శాంతి, మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ ... సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి , వారి విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త, మానవతావాది మహాత్మా జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా మందకృష్ణని కలిసిన దొమ్మట చంద్రశేఖర్



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :**కుకునూరు పల్లి మండల పరిధిలోని చిన్న కిష్టాపూర్ గ్రామ జై భీమ్ యూత్ ఆహ్వానంతో గురువారం రోజు గ్రామానికి విచ్చేసిన ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను తాను కొండపాక మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షునిగా ఎన్నిక అయిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి అయన ఆశీర్వదాలు తీసుకున్నానని తెలిపాడు వెలికట్ట గ్రామానికి చెందిన దొమ్మాట చంద్రశేఖర్. అనంతరం చంద్రశేఖర్ మాట్లాడు తూ ఎమ్మార్పీఎస్ తరఫున ప్రతి ఉద్యమంలో పాల్గొని రాజ్యాంగపరంగా మనకు రావలసిన హక్కులను సాధించడంలో ముందుండి పోరాడాలని, మాదిగల శ్రేయస్సు కోరి నిస్వార్థంగా కష్టపడాలని తనకు దిశానిర్దేశం చేశాడు మందకృష్ణ మాదిగ అన్నాడు. నాకు మండల అధ్యక్షునిగా పదవి వచ్చిన సందర్భంగా మందకృష్ణను కలవడం చాలా ఆనందంగా ఉన్నదని చంద్రశేఖర్ అన్నారు.

# జప్తినాచారం లో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల తో అన్నిచోట్ల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం రోజు జప్తినాచారం గ్రామంలో స్థానిక నాయకులుగజ్వేల్ ఆత్మ కమిటీ డైరెక్టర్లు ఆకారంసరోజ ,దుంపలపల్లి శ్రావణ్, ఐఎన్టియుసి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్‌గౌడ్‌లతో కలిసి ఐకేపీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిం చారు కొండపాక మండలం సూపరింటెండెంట్, కుకునూరుపల్లి ఎంపీడీవో రాంప్రసాద్, కొండపాక ఏపీఎం మద్దూమల్లి, అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వడ్ల కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదు అని మద్దతు ధర చెల్లించి నేరుగా రైతుల వద్ద నుండే ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది కావున రైతులు ఎవరు కూడా దళారులనునమ్మి మోసపోవద్దు అన్నారు,ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరకు వడ్ల కొనుగోలు కేంద్రా లలో మాత్రమే రైతులు వడ్లను అమ్ముకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిసి కవిత,గ్రామ పంచాయతీ కార్యదర్శి రాణి,సిఏ భవిత,విఓ లత, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నర్సిములు,హమాలీ సంఘం కార్మికులు, గిరినారాయణరెడ్డి, కర్ణాకర్,గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# మహామనిషి జ్యోతిబాపూలే 199వ జయంతి

**తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ ఆక్షన్ కమిటీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి**
**తెలంగాణ జేఏసీ నాయకులు బండకింది సింగరయ్య గౌడ్ అధ్యక్షతన**



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్:**మెజారిటీ ప్రజలైన నిమ్న జాతి వర్గాల ప్రజలకు మహామనిషి మహాత్మా జ్యోతిరావు పూలే అని తెలంగాణ ఉద్యమ కారుల జాయింట్ ఆక్షన్ కమిటీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి కొనియాడారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి, కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ధళిత సంక్షేమం భవన్ లో జ్యోతిరావు పూలే 199 వ జయంతి సభ జరిగింది. తెలంగాణ ఉద్యమ జాయింట్ ఆక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆ సంస్థ రాష్ట్ర నాయకులు బండకింది సింగరాయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలకు చెందిన నేతలు పాల్గొని ప్రసంగించారు. ముఖ్య అథితిగా పాల్గొన్న సుల్తాన్ యాదగిరి ప్రసంగిస్తూ ఎన్నో వేల సంవత్సరాలుగా పంచములకు విద్య అందని ద్రాక్షపండుగా ఉన్న సమయంలో వారిలో అక్షర జ్ఞానాన్ని అందించిన మహాయోదుడు జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. మహిళల ఉనికికి, వారి అభివృద్ధికి పూలే దంపతుల క్రుషి, పట్టుదల నేటి సామాజిక అభివృద్ధి లో వారి పాత్రను మరువలేమని అన్నారు. పూణేలో బాలిక పాఠశాల ఏర్పాటుతో దేశ భవిష్యత్తుకు బాటలేశారని అన్నారు. సతీసహగమనాన్ని, అంటరాని తనాన్ని వ్యతిరేకంగా ఉద్యమించారని గుర్తుచేశారు. వితంతు విహాలను ప్రోత్సహించి, సమానత్వం కోసం పరితపించిన వ్యక్తి మహాత్మా జ్యోతిబాపూలే అని కీర్తించారు. ఇలాంటి క్రమంలో అసమానతలు, బాల్య వివాహాలు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాటం జరిపిన పూలే దంపతుల ఆశయాల సాధనలో సమసమాజ స్థాపనలో నడుం కట్టాలని సుల్తాన్ యాదగిరి పిలుపునిచ్చారు. ఈపై కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గడ్డం శ్రీనివాస్, సిపిఎం శివన్నారాయణ, నగేష్, బీఎస్పీ బిర్రు యాకస్వామి, సుప్రియ రెడ్డి, పీఓడబ్ల్యూ(విముక్తి) పి.సునీత, మహానీయుల ఉత్సవ కమిటీ సాక్షి సురేందర్, పరుశురాం, టియుజేఏసి ప్రపుల్ రాంరెడ్డి, చర్చుల చంద్రన్న ప్రసాద్, తెలంగాణ ఉద్యమ కళాకారుల వేధిక ఏ.యాదగిరి, డోలక్ యాదగిరి, తెలంగాణ ఉద్యమ మహిళా వేధిక బాకారం లావణ్య, సిజి, బహుజన రక్షణ సమితి విజయ్ శంకర్ మరియు ఐ.ఎఫ్.టి.యు. షేక్ షావలి తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు. అనంతరం జ్యోతిబాపూలే చిత్రపటానికి పుష్పాంజులతో నివాళులు అర్పించారు.

# ఇంటర్ వరకు తెలుగును తప్పనిసరి చేయాలి-టిగ్లా సంఘం

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంస్కృతం చదువుతున్న/ ఆసక్తి ఉన్న విద్యార్థుల వివరాల గురించి సంస్కృత పోస్టుల ఆవశ్యకత గురించి తెలియ జేయాలని జూనియర్ కళాశాలల ప్రధానాచార్యులను జిల్లా అధికారులను ఇంటర్మీడియట్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వారు కోరుతూ సర్కులర్ జారీ చేసిన సంగతి మనకు విధితమే. ఈ విధంగా అడగడం వలన తెలుగు బోధిస్తున్న అధ్యాపకులు మరియు తెలుగు భాషాభిమానులు ఆందోళనకు గురవుతున్నారని టిగ్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నయీమ్ పాషా తెలియజేశారు. కేవలం మార్కుల కోసమే సంస్కృతాన్ని ప్రైవేటు కళాశాలలు ప్రోత్సహిస్తున్న సంగతి అందరికి తెలిసిన విషయమని గుర్తు చేస్తూ విద్యార్థులకు నిజజీవితంలో ఆ భాష వలన ఎటువంటి ఉపయోగం ఉండదని జనజీవనంలో ఎక్కడా ఉపయోగించని భాషని విద్యార్థులపై ఎలా రుద్దుతారని ప్రశ్నించారు. కేవలం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే తెలుగు ద్వితీయ భాషగా మనుగడ సాగిస్తుందని ఇప్పుడు సంస్కృతాన్ని పూర్తిస్థాయిలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ భాషగా ప్రవేశపెడితే విద్యార్థులు మార్కుల కోసం తెలుగును కాదని సంస్కృత భాషను తీసుకుంటారని దీనివలన అంతంత మాత్రంగా విద్యార్థులలో ఉన్న తెలుగు భాషా సామర్థ్యం భవిష్యత్తులో మరుగున పడుతుందని కేవలం పత్రికలకే తెలుగు భాష పరిమితమయ్యే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి సంస్కృతం విషయాన్ని తెరపైకి తెస్తూ అనవసరమైన ఆందోళనలను సృష్టిస్తున్నారని గతంలో ఇదే విషయంపై తెలుగు భాషా సంఘాలు, అధ్యాపక సంఘాలు, విద్యార్థులు ఆందోళన బాట పట్టగా అప్పటి ప్రభుత్వం ఆ ఆలోచన విరమించుకుందని గుర్తు చేశారు. పదవ తరగతి వరకు బోధించని భాష డిగ్రీలో ఉండని భాషను ఇంటెర్మీడియేట్ లో ప్రవేశపెట్టడం వలన ఎటువంటి ఉపయోగం ఉండదని, జనజీవనంలో ఉపయోగించని భాషను ప్రభుత్వ కళాశాలల్లో ప్రవేశపెట్టే ఆలోచనని ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు. అదే విధంగా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా మాతృభాష అయిన తెలుగును పరిరక్షించుకోవడానికి అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో తెలుగును తప్పనిసరి చేయాలని డిమాండ్ చేస్తున్నామని టిగ్లా అధ్యక్ష కార్యదర్శులు మైలారం జంగయ్య,నయీమ్ పాషా తెలియజేశారు. ఇప్పటికే విద్యార్థులు ఆంగ్లం మోజులో పడి పూర్తిస్థాయిలో తెలుగు మాట్లాడడానికే ఇబ్బంది పడుతున్న తరుణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగును బోధిస్తూ అమ్మ భాష పట్ల విద్యార్థులకు కనీస మమకారాన్ని కలిగిస్తున్న తరుణంలో ఇటువంటి ఆలోచనలు తగవని ప్రభుత్వ కళాశాలలో సంస్కృతాన్ని పూర్తిస్థాయిలో ప్రవేశపెట్టే ఆలోచన విరమించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు ఇంటర్ వరకు తెలుగును తప్పనిసరి చేయాలని గత ప్రభుత్వం ఈ విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేసి దానిని బట్టి



దాఖలు చేసిందని కనీసం ప్రస్తుత ప్రభుత్వమైనా ఇంటర్ వరకు తెలుగును తప్పని సరి చేసి మాతృభాషకు న్యాయం చేయాలని "తెలంగాణ ఇంటర్మీడియట్ ప్రభుత్వ అధ్యాపకుల సంఘం' '(టిగ్లా) డిమాండ్ చేస్తుంది. తెలంగాణ ఇంటర్మీడియట్ ప్రభుత్వ అధ్యాపకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నహీం పాష

# సెక్టార్ ఆఫీసర్లకు అప్పగించిన భాధ్యతలు సక్రమంగా నిర్వహించాలి

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:**పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా అప్రమత్తంగా వుండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సెక్టార్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో వున్న సెక్టార్ ఇంచార్జి పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ... హనుమాన్ జయంతి ర్యాలీ ప్రశాంత వాతావరణంలో జరిగేలా సెక్టార్ పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ర్యాలీ నిర్వహించే ప్రాంతాల్లో సెక్టార్ ఆఫీసర్లు పర్యటించి పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. సున్నిత ప్రాంతాల్లో వేడుకలు నిర్వహించే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పెర్కొన్నారు. ఏదైనా సమస్యలు వుంటే స్టేషన్



హౌస్ ఆఫీసర్ దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. అదేవిధంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలన్నారు. సెక్టార్ పోలీసింగ్ ద్వారా నేరాలు అడ్డుకోవడంతో పాటు ఎప్పుడు, ఏక్షణమైనా మేమున్నామని ప్రజల్లో భరోసా కల్పించాలని అన్నారు. ముఖ్యంగా గ్రామాలలో ర్యాలీలు, సదస్సులు నిర్వహించి మాదకద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా కట్టుదిట్టమైన నిఘాతో అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకొవాలని స్పష్టం చేశారు. ప్రతి కేసు విచారణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తద్వారా బాధితులకు సరియైన న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి పథకాలలో భాగంగా నిర్వహించే పలు కార్యక్రమాలలో ఎటువంటి ఆటంకాలు, శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా అధికారులు సమన్వయ సహకారం అందించాలని అన్నారు. అదేవిధంగా ఆన్‌లైన్ బెట్టింగ్,మోసాలు ,లోన్‌యాప్ కార్యకలాపాలపై పూర్తిగా నిఘాను పెంచాలని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం స్థానికులకు అవగాహన కల్పించి ప్రోత్సాహించాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్ అమలు చేయడం ద్వారా నేరాలు నియంత్రణలో వుంటాయని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా & ఆర్డర్ ప్రసాద్ రావు పాల్గొన్నారు.

# గంజాయి తో పట్టుబడిన ముగ్గురు యువకులు అరెస్ట్

**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**హన్మకొండ పోలీస్ వారు హనుమాన్ టెంపుల్ పెగడ పల్లి డబ్బాల వద్ద పెట్రోలింగ్ చేస్తూ ఉండగా ముగ్గురు యువకులు బైక్ పై అనుమాన స్పదంగా ఉండగా యస్.ఐ, కె. కిశోర్ మరయు వారి సిబ్బంది వారిని పట్టుకొని వారి వద్ద ఉన్న ప్లాస్టిక్ యూరియా సంచి ఓపెన్ చేసి చూడగా అందులో ఒక కవర్ లో ఎండు గంజాయిని స్వాధీనం చేసుకొని వారి ముగ్గురిని విచారించగా దేవునూరి సంజయ్ గంజాయి గురించి ఎంజాల శివరాం ను అడగగా శివరాం స్నేహితుడైన అఖిల్, గుర్రంపేట గ్రామం, వెంకటాపురం మండలం, ములుగు జిల్లా వాసి వద్ద దొరుకుతుందని తన ఫోన్ నంబర్ ఇవ్వగా, అతనికి ఫోన్ చేసి 3 కిలోల గంజాయి కావాలని అడగగా ఆ అఖిల్ అనే వ్యక్తి భూపాలపల్లి వద్దకి వస్తే ఇస్తాను అనగా మరో స్నేహితుడు భాగ్యరాజ్ తన స్కూటీ బండి పై ఇద్దరం భూపాలపల్లి కి వెళ్ళి అక్కడ అఖిల్ వద్ద 3 కిలోల గంజాయి కవర్ ఇవ్వగా వారికి డబ్బులు చెల్లించి ఇట్టి గంజాయి ఉన్న కవర్ ని తీసుకుని స్కూటీ డిక్కి లో పెట్టుకుని తిరిగి హన్మకొండ కు వచ్చి గంజాయి త్రాగే అలవాటు ఉన్న అతనికి వరుసకు తమ్ముడైన శివరాం కు అమ్మినాడు. ఇలా చాలా మంది గంజాయి త్రాగే వారికి అమ్మగా మిగిలిన గంజాయిని



తీసుకుని ఈ రోజు ఉదయం 11:30 గంటలకు సంజయ్, శివరాం మరియు మనోజ్ కుమార్ (గంజాయి త్రాగే వ్యక్తి) ఈ ముగ్గురు హనుమాన్ టెంపుల్, దబ్బల వద్దకు బజాజ్ పల్సర్ బైక్ పై రాగా పోలీసులను చూసి పారి పోవుటకు ప్రయత్నిస్తుండగా వెంటనే పట్టుకున్నారు. నేరం ఒప్పుకోలు మరియు స్వాదినపంచనామ చేసి పోలీస్ స్టేషన్ కు తీసుక వచ్చి పిర్యాదు ఇవ్వగా యస్.ఐ కె. అశోక్ కుమార్ కేసు నమోదు చేసి, అట్టి వ్యక్తుల వద్ద ఉన్న గంజాయిని తీసుకొని ఆ ముగ్గురు వ్యక్తులను ఈ రోజు అరెస్టు చేసి రిమాండ్ పై కోర్టులో హాజరు పరుస్తున్నారని చెప్పారు. నేరస్థుల పేర్లు:-

1) దేవునూరి సంజయ్ తండ్రి రామ్ మోహన్, వయస్సు 19 సంవత్సరాలు, కులం: సగర, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, ఆర్/ ఓ ఇంటి నెం. 5-11-1249 హనుమాన్ నగర్, హనుమకొండ
2). యెంజాల శివ రామ్ తండ్రి సదానందం, వయస్సు 19 సంవత్సరాలు, కులం: సగర, వృత్తి: టెయిల్స్ వర్క్, ఆర్/ఓ 5-11-955 సగర కాలనీ, హన్మకొండ
3) తుల మనోజ్ కుమార్ తండ్రి కుమారస్వామి, వయస్సు: 22 సంవత్సరాలు, కులం: మున్నూరు కాపు, వృత్తి: ఏసి మెకానిక్, ఆర్/ఓ కొత్తూరు జెండా, హన్మకొండ

పరారీలో ఉన్న నేరస్తుల పేర్లు:-
1) సందీప్, 2) అఖిల్, ఆర్/ఓ గుర్రంపేట గ్రామం, వెంకటాపురం మండలం, ములుగు జిల్లా,3) భాగ్యరాజ్,4) కరన్ ఆర్/ఓ కరీంనగర్,5) అద్యాంత్ ఆర్/ఓ కుమారపల్లి, హన్మకొండ, 6) దీనిష్ మరియు వాసు.

పై నేరస్థుల వద్ద స్వాధీనం చేసుకున్న వస్తువుల వివరాలు:
1) 1 కేజి 730 గ్రాముల ఎండు గంజాయి, 2) 2- సెల్ ఫోన్, 3) 2- మోటర్ సైకిల్ ను స్వాధీన పరుచుకున్నారు.

# 28 కోట్లతో నూతనంగా నిర్మించనున్న పాలిటెక్నిక్ కళాశాల భవనానికి శంకుస్థాపన చేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**విద్యార్థుల ఉజ్వల భవితకు పాలిటెక్నిక్ బాటలు వేస్తున్నదని వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండ లోని పాలిటెక్నిక్ కళాశాలలో 28 కోట్లతో నూతనంగా నిర్మించనున్న భవనానికి శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు లతో కలసి వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య భూమి పూజ, శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ విద్యకు రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. రాష్ట్రంలోని నిరుపేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 11 వేల కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్రంలోని 55



నియోజక వర్గాలలో మొదటి విడతన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తుందని ఎంపీ తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పాలనలో వరంగల్ జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ఎంపీ తెలిపారు. ఎంతో గొప్ప చరిత్ర కలిగిన వరంగల్ లో ఇప్పటికే మామునూరు ఎయిర్పోర్ట్ తో పాటు కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, నగర అభివృద్ధికి ప్రజా ప్రతినిధుల సమిష్టిగా కృషి చేస్తున్నామని తెలియ జేసారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి వరంగల్ నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ నూతన భవన నిర్మాణానికి కృషి చేసిన పూర్వపు విద్యార్థులను ఎంపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ , కుడా చైర్మన్ వెంకటరామిరెడ్డి, ఈ.వి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన చిట్టి దేవేందర్ రెడ్డి



**మన ప్రజాప్రతిని కొండపాక మండల్** :వరికోతలు సాగుతున్న సమయం లో వరి దాన్యం కొనుగోలులో రైతు లకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన సూచన మేరకు మండల వ్యాప్తంగా పాక్స్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిం స్తున్నారు డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి. ఇందులో భాగంగా శుక్రవారం రోజు వెలికట్ట లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వపరంగా రైతుల కు మద్దతు ధర చెల్లించి ప్రతి రైతు యొక్క చివరి గింజ వరకు కొనే బాధ్యత మాదే అన్నారు. కాబట్టి రైతులు ఎవరు కూడా దళారులను నమ్మి మోసపోవద్దన్నారు, వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించ డం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు ,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు వాసరి లింగారావు ఏఈఓ రమ్య శ్రీ, అధ్యక్షులు పెరుగు తిరుపతి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నరేందర్ రావు,శ్రీనివాస్ ,సిద్దులు ప్రభాస్, కోడెల గిరి, హమాలీ సంఘం కార్మికులు ,గ్రామ ప్రజలు, శ్రీనివాస్, నరేందర్, వేంకటేశ్వర్లు రైతులు పాల్గొన్నారు.

# రోడ్లపై ధాన్యాన్ని పోసి ఇతరుల మరణానికి కారణం కావొద్దు

**సాధ్యమైనంత వరకు రోడ్లపై ధాన్యాన్ని పోయవద్దు**
**చేర్యాల ఎస్ఐ నిరేష్**




**మన మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం:** చేర్యాల పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ నిరేష్ మాట్లాడుతూ రోడ్లపై ధాన్యం పోయడం వల్ల వాహనదారులు మోటార్ సైకిల్ వాహన దారులు రాత్రి సమయాలలో అది గమనించక ప్రమాదం జరిగి చనిపోవుచున్నారు. బావి దగ్గర ఇండ్ల వద్ద లేదా ఇతర ప్రదేశాలలో ధాన్యం పోయడానికి ఏర్పాటు చేసుకోవాలి, నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దు, రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని మోటార్ సైకిల్ వాహనదారులు తగిలి చనిపోవడం జరుగుతుంది.రోడ్లపై ధాన్యం పోయవద్దని సూచించారు.

# మహాత్ముల ఆశయాలను సాధిద్దాం

**లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల**






**నేరేడుచర్ల :(మన ప్రజాప్రతినిధి దినపత్రిక ):**లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనం గా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు రామస్వామి మరియు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ,మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం మనందరికీ ఆదర్శప్రాయ మని, విద్యార్థులు ఆయన అడుగుజాడల్లో నడుచుకుంటూ ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని ఆకాంక్షిం చారు. మహాత్ముల ఆశయ సాధనలో, వారి అడుగుజాడల్లో విద్యార్థులందరూ ప్రయాణించాలని వారు కోరారు. ఇట్టి కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు, జోన్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్, చింతకుంట్ల పూర్ణచంద్ర రెడ్డి, ఉప్పల లక్ష్మారెడ్డి,చిలక రాజు శ్రీనివాస్,సరికొప్పుల నాగేశ్వరరావు,,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి




**మన ప్రజాప్రతినిధి/ జహీరాబాద్:** ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే గారి జయంతి ఈరోజు మహాత్మా జ్యోతిబా పూలే గారి జన్మదిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయం లో వారి చిత్ర పటానికి పూలా మాలలు వేసి నివాళులు అర్పించిన లిగౌరవ శాసనసభ్యులు శ్రీ కోనింటీ మాణిక్ రావు గారు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ లిసామాజిక తత్వవేత్త, సామాజిక సంఘ సంస్కర్త,సమాజంలోని అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం మరియు విద్య కోసం జీవితాంతం కృషి చేసిన సంఘసేవకుడైన మహాత్మా జ్యోతీరావు పూలే జయంతి సందర్భంగా వారి సేవలను స్మరిస్తూ.వారికి నా ఘన నివాళులు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం ,సీనియర్ నాయకులు నామ రవికిరణ్,ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు బండి మోహన్, మహిళ పట్టణ అధ్యక్షురాలు మంజుల, జాగృతి అధ్యక్షురాలు అనుషమ్మ ,యువ నాయకులు మిథున్ రాజ్,మాజి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, వార్డ్ అధ్యక్షులు దత్తాత్రేయ,అలి,వెంకట్,విశ్వేశ్వర్,బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు రాకేష్, నాయకులు తులసి దాస్ గుప్తా, రాజ రమేష్ , జగదీశ్వర్ ,ఆనందం,ప్రవీణ్ పాటిల్,ఎజాస్ బాబా,గణేష్ ,నర్సింహ రెడ్డి,దీపక్ ,లక్ష్మీకాంత్ ,మోహన్ తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేసిన ఎంపీ ఈటల రాజేందర్ పట్నం మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్** :జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 36 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీ ఈటెల రాజేందర్, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ గారితో కలిసి అందజేసిన జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ తదితరులు.

# కిట్స్ వరంగల్ క్యాంపస్ లోని ఆడిటోరియంలో స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (ఎస్ ఎ సి-సాక్) వీడ్కోలు కార్యక్రమం -2025 వేడుక విజయవంతం

**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**కిట్స్ వరంగల్ లో స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (ఎస్ ఎసి-సాక్),కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ వరంగల్ (కిట్స్‌డబ్ల్యు) చే విద్యార్థి సమన్వయకర్తల బృందాన్ని విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి కోసం సాక్ ఆధ్వర్యంలో పాఠ్యాంశాలు మరియు అదనపు పాఠ్యేతర కార్య కలాపాలను విజయ వంతంగా నిర్వహించారు అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎం.పి., కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు సెక్రటరీ కరస్పాండెంట్ కెప్టెన్ వి. లక్ష్మీ కాంతా రావు కోశాధికారి పి. నారాయణ రెడ్డి ప్రిన్సిపాల్ని, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ కార్య నిర్వాహక అధ్యాపక బృందను మరియు విద్యార్థి సమన్వయకర్తల బృందాన్ని విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి కోసం ఎస్ ఏ సి ఆధ్వర్యంలో పాఠ్యాంశాలు మరియు అదనపు పాఠ్యేతర కార్య కలాపాలను విజయవంతంగా నిర్వహించినందుకు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ, సాక్ యొక్క ప్రధాన లక్ష్యం విద్యార్థుల అన్ని కార్య కలాపాలకు ప్రధాన కేంద్రంగా వ్యక్తిత్వం మరియు వైఖరిని పెంపొందించడం అని అన్నారు.దీని ఫలితంగా విద్యార్థి సాంకేతికంగా ఉన్నతంగా మరియు నైతికంగా బలంగా మారతాయి మరియు వారు భావోద్వేగ పరంగా కూడా సమతుల్యంగా ఉంటారు. విద్యార్థులు



క్రమశిక్షణ, అంకితభావం మరియు సంకల్పంతో బాగా రాణిస్తున్నారు, అంటే డి క్యూబ్ ఫార్ములా. సాంకేతిక మరియు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేటప్పుడు విద్యార్థుల ఆలోచనా విధానం గొప్పది మరియు అత్యంత అనుకూలంగా ఉంటుంది. సాక్ లో సంగీతం, నృత్యం, లలిత కళలు, ఫోటోగ్రఫీ మరియు మీడియా క్లబ్, హ్యుమానిటీ క్లబ్, ఎన్ సి సి క్లబ్, ఎన్ ఎస్ ఎస్ క్లబ్, స్పోర్ట్స్, గేమ్స్ క్లబ్, లిటరరీ క్లబ్, టెక్నికల్ క్లబ్, డిసిప్లినరీ క్లబ్ మరియు చాప్టర్ వంటి 10 క్లబ్‌లు ఉన్నాయి. వారు వర్క్‌షాప్‌లు, సెమినార్లు మరియు సాంస్కృతిక కార్యక్రమా లను సాక్ కింద మొత్తం 70 యాక్టివిటీ లను విజయ వంతంగా నిర్వహించారు. చివరికి విద్యార్థులు అభిప్రాయాన్ని తెలియజేసి, మేము జీవిత నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు మరియు వివిధ సాంకేతిక నైపుణ్యాలను సంపాదించుకున్నామని హైలైట్ చేశారు. విద్యార్థుల జ్ఞానాన్ని ఆవిష్కరణకు బదిలీ చేయడానికి మరియు విద్యార్థుల నిర్వహణ నైపుణ్యాలను మెరుగు పరచడానికి కార్య కలాపాలు అవసరమని తెలిపి ముగించారు ఈ కార్య క్రమంలో డీన్ విద్యార్థి వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ ఎం.శ్రీలత, అసోసియేట్ డీన్, ఎం. నరసింహారావు, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ డి. ప్రభాకరా చారి, వివిధ క్లబ్ ల ఫ్యాకల్టీ ఇన్‌ఛార్జిలు, డాక్టర్ ఎం. రణధీర్ కుమార్ (ఎన్‌సిసి క్లబ్), డాక్టర్ డబ్ల్యు. గ్రేస్ శాంతి డాక్టర్ డి. విద్యానాథ్ (లిటరరీ క్లబ్), వివిధ విభాగాల డీన్‌లందరూ, వివిధ విభాగాల హెచ్‌ఓడీలు, వివిధ క్లబ్‌ల ప్రధాన కార్యదర్శులు హెచ్. గౌరీ జాహ్నవి (జనరల్ సెక్రటరీ), ఎం. సాకేత్ (జనరల్ సెక్రటరీ), ఎండి. ఆసిఫ్ అబూబకర్ (జనరల్ సెక్రటరీ), ఎం. కిరిల్ ప్రవర్ష్ (జనరల్ సెక్రటరీ), టి. లక్ష్మీ నయన (జనరల్ సెక్రటరీ),వి. సిద్ధార్థ (జనరల్ సెక్రటరీ), నిషాత్ సుల్తానా (జనరల్ సెక్రటరీ), మరియం యాస్మీన్ (జనరల్ సెక్రటరీ), పి. భరత్ కుమార్ రెడ్డి (జనరల్ సెక్రటరీ), జి. మనోహర్ (జనరల్ సెక్రటరీ), బి. పావని (జనరల్ సెక్రటరీ), ఎ. అభిచరణ్ (అధ్యక్షుడు), జి. కృష్ణ మోహన్ (జాయింట్ సెక్రటరీ), పి. రక్షిత్ (పబ్లిక్ రిలేషన్స్) యం డి. సుఫియాన్ (జాయింట్ సెక్రెటరీ), యం. హరిణి (జాయింట్ సెక్రెటరీ), ఎస్. స్నేహ (జాయింట్ సెక్రెటరీ), జి. రాహుల్ (జాయింట్ సెక్రెటరీ), ఎస్. అద్విక్ (జాయింట్ సెక్రెటరీ) మరియు 260 మంది విద్యార్థులుమరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కోర్టు పీపీ గా నియమితులైన జీవన్ రెడ్డి ని సన్మానించిన సిద్దిపేట డిసిసి లీగల్ సెల్

**మనప్రజాప్రతినిధి//సిద్దిపేట:**ఈరో జు అనగా తేదీ 11 ఏప్రిల్ 2025 గురువారం రోజున సిద్దిపేట డిసిసి లీగల్ సెల్ జనరల్ సెక్రెటరీ అడ్వకేట్ బైరీ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే సిద్దిపేట జిల్లా కోర్టు పిపిగా నియమించబడిన న్యాయవాది కే జీవన్ రెడ్డి గారిని శాలువాతో సన్మానించి, పూలగుచ్ఛంతో అభినందనలు తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బయలు ప్రవీణ్ గారు మాట్లాడుతూ, జీవన్ రెడ్డి గారు విద్యార్థి దశ నుండే NSUI లో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవ చిన్న వయసు నుంచి చేయడం మొదలుపెట్టి అంచలంచెలుగా ఎదుగుతూ న్యాయవాది గా సేవలందిస్తూ సిద్దిపేట జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ గా పార్టీకి గదా 30 సంవత్సరాలుగా సేవలు చేస్తున్న జీవన్ రెడ్డి గారికి ప్రభుత్వం రాగానే తీపిగా నియమించి అతని సేవలకు ప్రతిఫలం




గా మంచి గౌరవాన్ని ఇచ్చిందన్నారు. అంతేకాక వాటికి సేవలు అందించిన ప్రతి కార్యకర్తకు కచ్చితంగా ఏదో ఒక రోజు కాంగ్రెస్‌పార్టీ మంచి గుర్తింపునిస్తుందని అన్నారు. కార్యక్రమంలో బిపి గా నియమించబడిన సన్మాన గ్రహీత జీవన్ రెడ్డి గారు మాట్లాడుతూ పార్టీకి నిజమైన సేవలు అందించిన వారిని పార్టీ కచ్చితంగా గుర్తిస్తుందని దానికి ప్రత్యక్షమే దర్శనం ఎప్పుడు వరకు తీపిగా నియమించడమేనని అన్నారు అంతేకాకుండా ప్రభుత్వం తన మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిజ మైన బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. ఇటి కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా డిసిసి లీగల్ సెల్ న్యాయవాదులు ch కనకయ్య,సూర్య కళ,పోగులమహేష్, గౌస్,రామకృష్ణ ,శ్రీకాంత్, అదన జిల్లా కోర్టు పి పి ఆత్మ రాములు గారు, బార్ అసోసియేషన్ సభ్యులు సీనియర్ నాయకులు ఏ బాబు రావు గారు,న్యాయవాదులు ఎన్ విచారి, నాగపూజ, రాజ్యలక్ష్మి, తాటికొండ రమేష్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# సంస్కృత ఓనమాలను ప్రవేశపెట్టడం ఎంతవరకు సమంజసం

**ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు లేని సంస్కృత భాషను ఇంటర్మీడియట్లో సంస్కృత ఓనమాలను ప్రవేశపెట్టడం ఎంతవరకు సమంజసం దేశంలో మాతృభాషకు ప్రాధాన్యత ఇస్తున్న తరుణంలో సంస్కృత భాష ప్రవేశపెట్టలని నిర్ణయం తీసుకోవడం విచారకరం ..టీ జి ఎల్ ఏ రాష్ట్ర అధ్యక్షులు కనకచంద్రం**

**మన ప్రజాప్రతినిధి//సిద్దిపేట:**సెకండ్ లాంగ్వేజ్ సబ్జెక్ట్ సంస్కృతము ను ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ కమిషనర్ గారికి వినతి పత్రం అందించడం జరిగింది అనంతరం తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కనక చంద్రం గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండ్ లాంగ్వేజ్ సంస్కృతం సబ్జెక్టు ప్రవేశపెట్టాలని




రీజినల్ జాయింట్ డైరెక్టర్ గారు ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేసి దీనిపై పునః సమీక్షనిచాలని దేశంలో కేంద్ర ప్రభుత్వం మరియు ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు తమ మాతృభాష కొరకు అధిక ప్రాధాన్యతమే ఇస్తూన్న సందర్భంలో మన రాష్ట్రం మాత్రం మాతృభాషకు గొడ్డలి పెట్టు లాంటి నిర్ణయాన్ని తీసుకోవడం విచారకరం అని, మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా మన మాతృభాష అయినా తెలుగును రక్షించుకోవాలని కోరారు ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు లేని సంస్కృత భాషను ఇంటర్మీడియట్లో సంస్కృత ఓనమాలు దిద్దించడం ఎంతవరకు సమంజసం అని వాపోయారు అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు మరియు అధ్యాపక సంఘాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా సంస్కృత భాష పై నిర్ణయాన్ని తీసుకుంటే భవిష్యత్తులో విద్యార్థులకు నష్టం జరిగే అవకాశం ఉంది అని దీన్ని మా అధ్యాపకుల సంఘం పూర్తిగా వ్యతిరేకిస్తు న్నామని తెలియజేశారు అలాగే గత 15 సంవత్సరాలుగా ఒకేషనల్ లో సాంక్షన్ కాని పోస్టులను మరియు కొత్తగా వచ్చిన 23 నూతన కళాశాలలో ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక పోస్టులను వెంటనే సాంక్షన్ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వెంకటకృష్ణా రెడ్డి యాదాద్రి జిల్లా అధ్యక్షులు మెరుగు లింగయ్య మరియు కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరాజిరెడ్డి సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి నగేష్ తదితరులు పాల్గొన్నారు

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కొమురవెల్లి మండల కేంద్రంలో

# పాదయాత్రలో పాల్గొన్న జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

**మనప్రజాప్రతినిధి//చేర్యాల:**సిద్దిపేట జిల్లా జనగామ నియోజకవర్గ పరిధిలోని కొమురవెల్లి మండల కేంద్రంలో పాదయాత్రగా పర్యటించిన జనగామ నియోజకవర్గ ఇన్చార్జి,మాజీ ఎమ్మెల్యే శ్రీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కొమురవెల్లి గ్రామంలో ప్రధాన వాడలలో పర్యటిస్తూ ప్రజలకు వివరించారు.గ్రామంలో ప్రజలతో ప్రతిజ్ఞ చేసి,రాష్ట్ర గీతాన్ని ఆలపించారు.గ్రామంలో ఉన్న మహాత్మా గాంధీ మరియు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ,2014 నుంచి అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దేశ అభివృద్ధి పక్కన పెట్టి విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజలను తప్పుదోవ పట్టిస్తుం దన్నారు అఖిలభారత కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ఆదేశాలమేరకు ,జిల్లా పర్యవేక్షకులు మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి లకావత్ ధన్వంతి ఆధ్వర్యంలో




జనగామ నియోజకవర్గ పరిదిలోని అన్ని గ్రామాలలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదం పేరుతో ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామన్నారు.జనగామ నియోజకవర్గ అభివృద్ధికి నేను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు.దొంగ ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే ఇంతవరకును గ్రామాలలో కనపడటం లేదని



విమర్శించారు.ఈ పాదయాత్ర కార్యక్రమంలో కొమురవెల్లి మండల పార్టీ నాయకులు,జిల్లా నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చేర్యాల లో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి క్యాంపు కార్యాలయంలో జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు**



**మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం:**సమాజంలో కుల వ్యవస్థ నిర్మూలన కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని జనగామ డీసీసీ అధ్యక్షులు,నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మహాత్మాజ్యోతి రావు పూలే 198వ జయంతి పురస్కరించుకుని శుక్రవారం చేర్యాల క్యాంపు కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు ,జనగామ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే బాల్య వివాహాల నిర్మూలనకు, విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. మహాత్మా జ్యోతిరావ్ పూలేను స్ఫూర్తిగా తీసుకుని కాంగ్రెస్ పార్టీ బీసీల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తుందని వెల్లడించారు. సమాజంలో అందరికీ స్వేచ్ఛ, సమానత్వం, ఐకమత్యం కోసం పాటుపడిన ధీశాలి పూలే అని అభిప్రాయపడ్డారు. ఆడబిడ్డలకు చదువు ఎంతో ముఖ్యమని నమ్మి వారి విద్యాభివృద్ధికి అహరహం శ్రమించిన గొప్ప సంస్కర్త అని, వితంతువుల బిడ్డలు అనాథలు కాకూడదని నమ్మి వారికి అండగా నిలబడిన నిస్వార్థ సేవకుడు అని కొనియాడారు.నేటి రాజకీయ పక్షాలు సైతం ఆయన చూపిన సామాజిక న్యాయం, సామాజిక ప్రభుత్వం అనే మార్గంలో పయనించడం ఆయన దార్శనికతకు, ముందు చూపునకు తార్కాణమన్నారు.ఈ కార్యక్రమంలో చేర్యాల పట్టణ కాంగ్రెస్ నాయకులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలి

**బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**



**నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):**భారతదేశంలో అత్యున్నత గౌరవ పురస్కార మైన భారత రత్న అవార్డు ను పూలే దంపతులకు ఇవ్వాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు శుక్రవారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఈ గౌరవపురస్కారానికి పూలే దంపతులు తప్ప భారతదేశం చరిత్రలో మరో జంట దొరకదని అసలు ప్రపంచంలోనే రెండు శరీరాలు ఒకే మనసుతో జీవితాంతము మానవ మార్పు కృషి చేసిన మహోన్నతమైన జంట మరొకటి ఈ భూమి మీద లేదని అది ఒక పూలే జంటకు మాత్రమే సాధ్యమైందని వారికి భారతరత్న ఇచ్చి కేంద్ర ప్రభుత్వం తమ గౌరవాన్ని చాటుకోవాలని ఆయన అన్నారు. వెనుకబడ్డ బీసీ కులంలో పుట్టడం వల్లనే జ్యోతిరావు పూలే కు ఇంతవరకు భారతరత్న ఇవ్వలేదని అగ్రవర్ణాలు చెందిన అనేకమందికి ఈ దేశంలో భారతరత్న అవార్డు ఇచ్చారని, శూద్రుడైన చత్రపతి శివాజీని దేశం ముందు పెట్టింది పూలేనే అన్న విషయాన్ని అందరూ గ్రహించాలని జ్యోతిరావు పూలేకు భారతరత్న ఇవ్వాలని కర్ణాటక మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీలో తీర్మానం పాస్ చేసి కేంద్రానికి పంపాలని, ఆనాటి సంఘసంస్కర్తలుగా పేర్కొన అనేకమంది అగ్రకులాల వారు తమ భార్యలకు ఎలాంటి చదువు చెప్పించలేదని కానీ జ్యోతిరావు పూలే తన భార్యను మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దిన ఘన చరిత్ర ఆయనది అని ఈ దేశంలో అగ్ర కులాలు తమ చదువులకు పునాదులు వేసిన జంటగా పోలేరు చూడటం లేదని వారి నుంచి ఒక మేధావి కూడా వారి గురించి రాయడం మాట్లాడడం కల్పించడం లేదని వారిని గుర్తించి గౌరవించడం మన విధి అని ఆయన అన్నారు కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమ గుండ్ల నగేష్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వరరావు బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి సుందరయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఇంజమూరి మల్లయ్య ఇంజమూరి వెంకటయ్య వాసా పల్లయ్య సయ్యద్ అవిరేండ్ల నాగేందర్ హుస్సేన్ కొమరాజు వెంకట్ అంబటి బిక్షం వెంకటేశ్వర్లు మాజీ సర్పంచి ఆకారపు వెంకటేశ్వర్లు సు రోజు సీతారాములు వడ్లమూడి ఉపేందర్ ముత్యాల భాస్కర్ బత్తిని శ్రీనివాసగౌడ్ పాల్గొన్నారు

# సమాజం కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిబాపూలే

**199వ పూలే జయంతి లో రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**
**ములుగు రోడ్డు లోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మంత్రి సురేఖ, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్. నాగరాజు, కలెక్టర్లు డాక్టర్ సత్య శారద ప్రావీణ్య**



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**సమాజంలో అన్ని వర్గాల సమానత్వం కోసం పోరాడిన మహనీయులలో మహాత్మా జ్యోతిబాపూలే ఒకరని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.శుక్రవారం హనుమకొండ జిల్లా ములుగు రోడ్డు జంక్షన్ లోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ,వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి కే ఆర్ నాగరాజు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య,డాక్టర్ సత్య శారద,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఆనాటి సమాజంలోని రుగ్మతలను పారద్రోలడానికి ఉద్యమిస్తూ భవిష్యత్ తరాలకు మార్గం చూపిన మహనీయుల్లో జ్యోతిబాపూలే ఒకరని పేర్కొన్నారు. అంటరానితనాన్ని రూపుమాపేందుకు, విద్యా విషయంలో పూలే దంపతులు చేసిన కృషి ఎంతో గొప్పదన్నారు. సమానత్వం కోసం వారు చేసిన సేవలు మరువ లేనివని పేర్కొన్నారు. మహిళలు విద్యావంతులు కావాలని చెప్పిన మొదటి వ్యక్తి జ్యోతిబా పూలే అని అన్నారు. జ్యోతిబా పూలే సతీమణి అయిన సావిత్రిబాయి పూలే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సేవలను అందించారని, పూలే దంపతులు ఆనాడే బాలికల కోసం విద్యాలయాన్ని స్థాపించి బాలికలు చదువుకోవాలని అవగాహన కల్పించారని గుర్తు చేశారు. సమాజానికి జ్యోతిబాపూలే అందించిన సేవలను ఆదర్శంగా తీసుకొని అంబేద్కర్ లాంటి వారు ముందుకు సాగారని అన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేశారని, వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించారని పేర్కొన్నారు.సమాజంలో అభివృద్ధి అనేక సంస్కరణలు తీసుకువచ్చి చరిత్రలో పూలే దంపతులు నిలిచారని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే అనేక కార్యక్రమాలను చేసిన మహనీయుల కృషి ఫలితంగానే మనం ఆ ఫలాలను పొందుతున్నామన్నారు.జనాభా దామాషా ప్రకారం బీసీలకు హక్కులు కల్పించాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టి అమలు చేస్తున్నామని అన్నారు.మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో హను మకొండ,వరంగల్ ఆర్డీవోలు రాథోడ్ రమేష్,సత్యపాల్ రెడ్డి, హనుమకొండ జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి రామ్‌రెడ్డి,ఇతర అధికారులతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఆ దేవి దర్శనం ఏడాదికి ఒకసారే!

మంగళాదేవి కన్నగి ఆలయ సందర్శన ఆధ్యాత్మిక యాత్ర మాత్రమే కాదు, సాహస యాత్ర కూడా. చుట్టూ క్రూరమృగాల సంచారం ఉన్న దట్టమైన అడవుల మధ్య ఉన్న ఈ ఆలయంలోకి భక్తులను ఏడాదికి ఒకసారి మాత్రమే అనుమతిస్తారు. కేరళ, తమిళనాడు రాష్ట్రాల సరిహద్దుల్లో కొలువైన మంగళాదేవి కన్నగికి చారిత్రకంగానూ, సాహిత్యపరంగానూ కూడా ప్రాధాన్యం ఉంది.పశ్చిమ కనుమల్లోని పెరియార్ పులుల అభయారణ్యం వృక్ష, జీవ వైవిధ్యానికి నెలవు. ఈ అరణ్యంలో... సముద్ర మట్టానికి దాదాపు అయిదువేల అడుగుల ఎత్తున ఉన్న మంగళాదేవి కన్నగి ఆలయానికి ఎన్నో విశిష్టతలు ఉన్నాయి. దీని నిర్మాణం వెనుక ఆసక్తికరమైన కథ ఉందిప్రాచీన తమిళ సాహిత్యంలో గొప్ప ఇతిహాసాలుగా పరిగణించే అయిదింటిలో 'సిలప్పదికారం' ఒకటి. దీన్ని క్రీస్తుశకం అయిదు, ఆరు శతాబ్దాల మధ్య తమిళ సంగమ సాహిత్య యుగంలో రచించారనేది చరిత్రకారుల అభిప్రాయం. ఒక సామాన్య మహిళ ప్రధాన పాత్రగా రూపొందిన తొలి తమిళ కావ్యం కూడా ఇదే. 'సిలప్పదికారం' కథాంశానికి వస్తే... కోవలన్ అనే ధనికుడైన వ్యాపారితో కన్నగి వివాహం జరిగింది. తన సంపదనంతటినీ ఒక నర్తకి కోసం ఖర్చు చేసిన కోవలన్... పశ్చాత్తాపంతో తిరిగి భార్యను చేరుకున్నాడు. కొత్త జీవితాన్ని మొదలుపెట్టాలని నిర్ణయించుకున్న ఆ దంపతులు... మదురై నగరానికి వెళ్ళారు. అక్కడ కన్నగి కాలి అందెను అమ్మడానికి వెళ్ళాడు. మదురై రాణి కాలి అందె దొంగతనానికి గురి కావడంతో... దానికోసం వెతుకుతున్న భటులు కోవలన్‌ను అనుమానించి బంధించారు. ఎలాంటి విచారణ లేకుండానే రాజు ఆదేశం మేరకు కోవలన్‌కు మరణ శిక్ష అమలు చేశారు. ఈ సంగతి తెలిసిన కన్నగి రాజాస్థానానికి వెళ్ళి, చోరీకి గురైన అందె, కోవలన్ అమ్మబోయిన అందె ఒకటి



కాదని నిరూపించింది. దాంతో... ఒక నిరపరాధిని శిక్షించాననే వేదనతో రాజు గుండె పగిలి మరణించాడు. కన్నగి కోపాగ్నికి మధురై నగరం దగ్ధమయింది. ఆ తరువాత పధ్నాలుగు రోజుల పాటు కాలినడకన ప్రయాణించిన కన్నగి... ప్రస్తుతం ఆలయం ఉన్న ప్రదేశమైన వెంగైకనల్ నెడున్‌కుండ్రం దగ్గరకు చేరుకుంది. అక్కడ దివ్య రూపంలో ఉన్న తన భర్తను ఆమె కలుసుకుందనీ, వారిద్దరూ ఆకాశంలోకి ఎగిరి అంతర్ధానమైపోయారనీ ఆ ఇతిహాసం చెబుతోంది. ఈ అపూర్వ ఘటనను ప్రత్యక్షంగా చూసినవారు... చేర రాజు సెంగుట్టువన్‌కు వివరించగా... ఆయన ఆ ప్రదేశాన్ని సందర్శించాడనీ, హిమాలయాల నుంచి శిలలను తెప్పించి... కన్నగి ఆలయాన్ని నిర్మించాడనీ స్థల పురాణం వెల్లడిస్తోంది. సెంగుట్టవన్ క్రీస్తుశకం రెండో శతాబ్దానికి చెందినవాడు. కాబట్టి ఈ ఆలయం 1800 ఏళ్ళ నాటిదని స్థానికులు పేర్కొంటున్నారు.

ఎన్నో ఆంక్షల మధ్య...

కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో కన్నగిని దేవతగా ఆరాధించే ఆలయాలు అనేక చోట్ల కనిపిస్తాయి. మంగళాదేవి కన్నగి ఆలయం అడవుల్లో ఉండడం వల్ల చేరుకోవడం కష్టం. దానికి తోడు ఈ ప్రాంతాన్ని అభయారణ్యంగా ప్రకటించడంతో అనేక ఆంక్షలు అమలవుతున్నాయి. ప్రతి సంవత్సరం చైత్ర పౌర్ణమినాడు జరిగే ఉత్సవాలకు మాత్రమే భక్తులను అనుమతిస్తారు. అటవీ, పోలీసు అధికారుల పర్యవేక్షణలో ఈ యాత్ర సాగుతుంది. ఈ ఉత్సవాలను కేరళ, తమిళనాడు ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తాయి. పర్యావరణ పరిరక్షణ కోసం, జంతువుల భద్రత కోసం ఈ ప్రాంతం మీద నిరంతరం నిఘా ఉంటుంది. మామూలు రోజుల్లో ఈ ప్రాంతాన్ని సందర్శించాలంటే... అటవీ అధికారుల అనుమతి తప్పనిసరి. చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఆలయం కావడంతో... దీన్ని యథాతథ స్థితిలో కేరళ పురావాస్తు శాఖ భద్రపరిచింది. ఈ కారణంగా... ఆలయం శిథిలావస్థలో దర్శనమిస్తుంది. దీర్ఘచతురస్రాకారంలోని గ్రానైట్ రాళ్ళను పేర్చినట్టుండే ఈ కట్టడంలో పాండ్య నిర్మాణ శైలి కనిపిస్తుంది. ఇక్కడ మంగళాదేవితో పాటు శివుడు, వినాయకుడు తదితర ఉపాలయాలు ఉన్నాయి. చైత్ర పౌర్ణమినాడు అమ్మవారికి విశేష అలంకరణ, ప్రత్యేక పూజలు జరుగుతాయి. ఆమెను దర్శించుకోవడానికి వేల సంఖ్యలో భక్తులు తరలివస్తారు.

ఎలా వెళ్ళాలి?

కేరళలోని ఇడుక్కి జిల్లాలోని కుమిలీ నుంచి సుమారు పది కిలోమీటర్లు, తమిళనాడులోని తేని జిల్లా పళియంకుడి నుంచి ఏడు కిలోమీటర్ల దూరంలో మంగళాదేవి కన్నగి ఆలయం ఉంది. ఇరువైపులా నుంచి ట్రెక్కింగ్ చేయవచ్చు. అయితే కుమిలీ నుంచి జీపుల్లో ప్రయాణించే అవకాశం ఉంది.

# మంచి దోసకాయను ఎలా గుర్తించాలి?



వేసవిలో దోసకాయలకు డిమాండ్ పెరుగుతుంది. ఎందుకంటే, దోసకాయలు తినడం వల్ల శరీరానికి ఉపశమనం లభిస్తుంది. ప్రతి ఒక్కరూ దీనిని ఏదో ఒక రూపంలో తమ ఆహారంలో చేర్చుకుంటారు. కానీ, దోసకాయ చేదుగా అనిపిస్తే మొత్తం రుచి పోతుంది.కాబట్టి, దోసకాయలు కొనేటప్పుడు మనం కొన్ని విషయాలను దృష్టిలో ఉంచాలి. మార్కెట్లో ఉండే ప్రతి దోసకాయ మంచిగా ఉండదు. కొన్ని చేదుగా కూడా ఉంటాయి. కాబట్టి, మంచి దోసకాయను ఎలా గుర్తించాలో ఇప్పుడు తెలుసుకుందాం..దోసకాయలు కొనేటప్పుడు ముదురు ఆకుపచ్చగా ఉండి గట్టిగా ఉండే వాటిని తీసుకోండి. సాధారణంగా లేత లేదా పసుపు రంగులో ఉండే దోసకాయలు ఎక్కువగా పండినవి ఉంటాయి. అవి చేదుగా అనిపించవచ్చు.దోసకాయను చేతిలో పట్టుకుని తేలికగా నొక్కండి. ఎక్కడైనా దోసకాయ మెత్తగా ఉందని మీకు అనిపిస్తే దానిని కొనకండి.కూరగాయలు ఎక్కువ కాలం ఉండటానికి కొందరు వాటిపైన మైనపును పూస్తారు. కాబట్టి, మీ వేలుగోళ్లను ఉపయోగించి దోసకాయలను కొద్దిగా గీకడానికి ప్రయత్నించండి. చిన్నగా, సన్నగా ఉండే దోసకాయలను ఎంచుకోండి. చిన్న దోసకాయలు తాజాగా ఉంటాయి. తక్కువ విత్తనాలను కలిగి ఉంటాయి.దోసకాయ నిటారుగా ఉండేలా చూసుకోండి. వంకరగా ఉన్న దోసకాయలు చేదుగా ఉంటాయి.దోసకాయ తినడం వల్ల కలిగే ప్రయోజనాలుమార్కెట్లో మంచి దోసకాయను గుర్తించడం ఎలా..దోసకాయలలో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి, ఇవి బరువు తగ్గడానికి సహాయపడతాయి.దోసకాయలలో పెద్ద మొత్తంలో ఫైబర్ ఉంటుంది. కాబట్టి ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. ఇది కడుపు సంబంధిత సమస్యలను కూడా తగ్గిస్తుంది.దోసకాయలు తినడం వల్ల శరీరం హైడ్రేటెడ్ గా ఉండి, డీహైడ్రేషన్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. దోసకాయలలో మంచి మొత్తంలో ఎలక్ట్రోలైట్లు ఉంటాయి. కాబట్టి రోజూ దోసకాయలు తినడం వల్ల నిర్జలీకరణాన్ని నివారించవచ్చు. దోసకాయలో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. ఇది దృష్టిని మెరుగుపరుస్తుంది. దోసకాయను ఆహారంలో చేర్చుకోవడం వల్ల కళ్ళు ఆరోగ్యంగా ఉంటాయి.

# వేసవిలో ఫ్రిజ్‌లోని చల్లని నీళ్లు తాగుతున్నారా.. జాగ్రత్త..



సమ్మర్ సీజన్‌లో నీరు ఎక్కువగా తీసుకోని, హైడ్రేటెడ్‌గా ఉండటం చాలా ముఖ్యం. ఈ సీజన్‌లో చాలా మందికి చల్లని పానీయాలు తీసుకోవాలని అనిపిస్తుంటుంది. లస్సీ, మజ్జిగ, కొబ్బరి నీళ్లను ఎక్కువగా తీసుకుంటారు. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి నాలుగు నుండి ఐదు లీటర్ల నీరు తాగాలని నిపుణులు సిఫార్సు చేస్తారు. వేసవి కావడంతో చాలా మంది ఎక్కువ గా రిఫ్రిజిరేటర్ లోని చల్లని నీరు తాగడానికి ఇష్టపడతారు. అయితే, ఫ్రిజ్‌లోని చల్లని నీళ్లు తాగితే ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆయుర్వేదం కూడా చల్లటి నీరు ఆరోగ్యానికి హానికరమని చెబుతుంది. ముఖ్యంగా రిఫ్రిజిరేటర్ నుండి చల్లటి నీరు తాగ కూడదని సలహా ఇస్తుంది.ఈ రోజు మనం రిఫ్రిజిరేటర్ నీరు తాగితే ఎలాంటి ఆరోగ్య సమస్యలు వస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం..హృదయ స్పందన రేటు నెమ్మదిస్తుంది వేసవిలో రిఫ్రిజిరేటర్ నీటిని ఎక్కువగా తాగితే, అది మీ హృదయ స్పందన రేటును తగ్గిస్తుంది. హృదయ స్పందన రేటు మందగించినప్పుడు, రక్త ప్రసరణ తగ్గుతుంది. ఇది తలతిరగడం, అలసట, బలహీనత వంటి సమస్యలకు దారితీస్తుంది.మలబద్ధకం సమస్యమీరు రిఫ్రిజిరేటర్ నుండి చల్లని నీరు తాగితే మీకు మలబద్ధకం సమస్య రావొచ్చు. చల్లటి నీరు పేగు పనితీరును ప్రభావితం చేస్తుంది. జీర్ణక్రియ, విసర్జన ప్రక్రియలను అడ్డుకుంటుంది. దీని కారణంగా శరీరం నుండి విషాన్ని తొలగించడం కష్టం అవుతుంది.గొంతు నొప్పి వచ్చే అవకాశం మీరు క్రమం తప్పకుండా చల్లని నీరు తాగితే అది గొంతు నొప్పికి కారణమవుతుంది. గొంతులో వాపు, చికాకు కలుగుతుంది. దీనివల్ల గొంతులో శ్లేష్మం పేరుకుపోతుంది. మీకు గొంతు నొప్పి రావడమే కాకుండా జలుబు, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కూడా వస్తుంది.తలనొప్పి మీరు ఎండలో బయట తిరిగిన తర్వాత ఇంటికి రాగానే చల్లని నీరు తాగితే మీకు తలనొప్పి రావచ్చు. చల్లటి నీరు తాగడం వల్ల శరీరం త్వరగా చల్లబడుతుంది. ఇది శరీరంలోని నరాలను, ముఖ్యంగా వెన్నెముక నరాలను ప్రభావితం చేస్తుంది. అంతేకాకుండా, ఇది మెదడును కూడా ప్రభావితం చేస్తుంది.బరువు పెరగవచ్చుమీరు త్వరగా బరువు తగ్గాలనుకుంటే రిఫ్రిజిరేటెడ్ నీరు తాగడం మానేయండి.

# 13వ వార్డు లో సన్నబియ్యం భోజన కార్యక్రమంలో పాల్గొన్న చిన వెంకట్ రెడ్డి దంపతులు



**నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )** :నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు నందు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిన్న వెంకటరెడ్డి మంజుల దంపతులు సన్న బియ్యం భోజన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి చిన వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్రలోనే తెలంగాణలో సన్నబియ్యం ఇవ్వడం చాలా సంతోషకరమని కొంతమంది సన్నాసులు మాట్లాడతూ ఏదో బిజెపి ప్రభుత్వం ఇస్తుందని భారత దేశంలో మెజార్టీ రాష్ట్రాల్లో ఉన్న బిజెపి కేంద్రంలోఉండి కూడా ఆ రాష్ట్రాలలో ఎందుకు ఇవ్వటం లేదో వారు ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలి మాట్లాడేటప్పుడు ఏదిబడితే అది మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని స్వతంత్ర భారతదేశంలోనే ఎక్కడలేని విధంగా మరి తెలంగాణలో మరి సన్న బియ్యం కార్యక్రమాన్ని మన మంత్రివర్యులు సివిల్ సప్లై శాఖ మాత్యులు నలమాద ఉత్తంకుమార్ రెడ్డి వారి ఆలోచనతో మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి దేశంలోనే ఎక్కడ లేని విధంగా మరి మన రాష్ట్రంలో సన్నబియాన్ని మొదలు పెట్టారని, ప్రజలు దాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చులకూరి ప్రకాష్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సందీప్ రెడ్డి నూకల డైరెక్టర్ మచ్చ శీను కత్తి శ్రీనివాస్ రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్తియాక్ ఎస్టి సెల్ అధ్యక్షులు ఎస్టీ సెల్ అధ్యక్షులు పాండు నాయకు చింతమల్ల సైదులువీరబాబుకర్ణం వినోద్ కాంగ్రెస్ పార్టీనాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

**అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**






**మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం:** చేర్యాల మండలం శబాష్ గూడెం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఆవిష్కరించే గొప్ప అవకాశం అది కూడా నా సోదరుడు 25 ఏళ్లుగా MRPS ఉద్యమానికి అండదండలు అందిస్తూ ఈ జనగామ నియోజకవర్గానికి శాసనసభ్యుడుగా ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్న సమక్షంలో ఇద్దరు కలిసి అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఆవిష్కరించే ఒక గొప్ప అవకాశం అదృష్టం కల్పించిన మీ అందరికి ప్రత్యేక ధన్యవాదాలు.. అని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం కోసం శభాష్ గూడం వచ్చినందుకు చాలా సంతోషంగా ఉన్నదని అందులో నా సోదరుడు మందకృష్ణ తో కలిసి విగ్రహావిష్కరణ చేయడం చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు దేశ భవిష్యత్తు కోసం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఎంతో గొప్పదని అందుకే ప్రజలు కూడా డాక్టర్ అంబేద్కర్ చూపిన అడుగు జాడల్లో నడుస్తూ మంచి భవిష్యత్తులోకి వెళ్లాలని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో శభాష్ గూడెం ప్రజలు, కార్యకర్తలు, నాయకులు, పాల్గొన్నారు

# రమ్యరిచ్ హాస్పిటల్ ను ప్రారంభించిన రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య





**మనప్రజాప్రతినిధి//అక్కరుపేట:** అక్కరుపేట భూంపల్లి మండల కేంద్రం లో ఏర్పరచిన రమ్యరిచ్ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమిషన్ చైర్మన్ గౌ.శ్రీ.బక్కి వెంకటయ్య గారిని ఆహ్వానించగా వారు ఈరోజు హాజరు అయి ఆసుపత్రిని ప్రారంభించారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో చైర్మన్ వెంకటయ్య గమాట్లాడుతూ...ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంది మంచి వైద్యం అందించాలని కోరారు.అలాగేమానవ సేవే మాధవ సేవ.అని అన్నారు.కార్యక్రమం అనంతరం చైర్మన్ వెంకటయ్య గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సన్మానం చేశారుఈ కార్యక్రమం లో వెంకటయ్య గారితో పాటు ఏఎంసి చైర్మన్ చింతల జ్యోతీ-కృష్ణ, పిఏసిఎస్ చైర్మన్ శేర్ల కైలాసం,అక్కరు పేట-భూంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపలి రవి,అక్కరు పేట మాజీ సర్పంచ్ స్వరూప-బుచ్చయ్య,భూంపల్లి మాజీ ఎంపీటీసీ ఆబ్బుల ఉమరని-బాలగౌడ్ తాజా మాజీ ఉపసర్పంచ్ వడ్ల ప్రభాకర్,చిట్టాపూర్ మాజీ సర్పంచ్ పోతనక రాజయ్య,పాపని స్వామి,ఇతర ప్రజాప్రినిధులు, ఆసుపత్రి యాజమాన్యం,ప్రజలు ఇతరులు ఉన్నారు

# తుట్టెలు తుట్టెలుగా జుట్టు రాలుతుందా.. ఇక చింతించకండి.. ఉదయాన్నే ఇది ట్రై చేయండి.!

కరివేపాకు, సుగంధభరితమైన ఆకుకూర, భారతీయ వంటకాలలో ఒక ముఖ్యమైన పదార్థం. ఇది ఆహారానికి రుచిని ఇవ్వడమే కాకుండా, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంది. కరివేపాకులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి, ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. కరివేపాకు నీటిని ఖాళీ కడుపుతో తాగడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి.జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: ఖాళీ కడుపుతో కరివేపాకు నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కరివేపాకులో జీర్ణ ఎంజైమ్‌లను ప్రేరేపించే గుణాలు ఉన్నాయి. ఇది ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడానికి సహాయపడుతుంది. మలబద్ధకం, వికారం, అజీర్ణం వంటి జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. కరివేపాకులో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది, ఇది మలబద్ధకాన్ని నివారించడానికి,ప్రేగు కదలికలను మెరుగుపరచడానికి సహాయపడుతుంది.శరీరాన్ని డీటాక్సిఫై చేస్తుంది: కరివేపాకు నీరు సహజమైన డీటాక్సిఫైయర్‌గా పనిచేస్తుంది. ఇది శరీరంలోని టాక్సిన్స్‌ను తొలగించడానికి సహాయపడుతుంది , రక్తాన్ని శుద్ధి చేస్తుంది. కరివేపాకులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి, ఇవి ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి, కణాలను నష్టం నుండి రక్షించడానికి సహాయపడతాయి. శరీరాన్ని డీటాక్సిఫై చేయడం వల్ల చర్మం ఆరోగ్యం మెరుగుపడుతుంది, రోగనిరోధక శక్తి పెరుగుతుంది మొత్తం ఆరోగ్యం మెరుగుపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: కరివేపాకు నీరు మధుమేహం ఉన్నవారికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. కరివేపాకులో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే గుణాలు ఉన్నాయి. ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడానికి,గ్లూకోజ్ శోషణను తగ్గించడానికి సహాయపడుతుంది. మధుమేహం ఉన్నవారు ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో కరివేపాకు నీరు తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవచ్చు.బరువు తగ్గడానికి సహాయపడుతుంది: బరువు తగ్గాలనుకునే వారికి కరివేపాకు నీరు అద్భుతమైన పానీయం. ఇది జీవక్రియను పెంచడానికి, కొవ్వును కరిగించడానికి సహాయపడుతుంది. కరివేపాకులో కొవ్వును కరిగించే గుణాలు ఉన్నాయి.ఇది శరీరంలో కొవ్వు నిల్వలను తగ్గించడానికి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. కరివేపాకు నీరు తక్కువ కేలరీల పానీయం , ఇది ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది,ఇది అతిగా తినడాన్ని నివారించడానికి సహాయపడుతుంది. "మామిడిపండు తిన్న తర్వాత ఇవి తినొద్దు, ఈ పనులు అసలే చెయ్యొద్దు!" జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది